www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 176 | మంగళవారం | 22, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## రండి.. కొత్త ఆవిష్కరణలతో

# పెట్టుబడులు పెట్టండి..

- తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు
- ఒసాకా ఎక్స్ పోలో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ పెవిలియన్
- ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో జపాన్ వ్యాపార వేత్తలను ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ వేదికగా ప్రపంచానికి చాటి చెప్పారు. ఒసాకాలో జరిగిన వరల్డ్ ఎక్స్ పోలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పాలుపంచుకుంది. వివిధ రంగాలకు చెందిన వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలతో విడివిడిగా సమావేశమైంది. వివిధ రంగాల్లో రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను వారితో చర్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఒసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్పోలో దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ పాలుపంచు కోవటం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ, జపాన్ల మధ్య ఉన్నచారిత్రక స్నేహాన్ని దీర్ఘకాల భాగస్వామ్యంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. కొత్త ఆవిష్కరణలతో భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనకు కలిసి పనిచేద్దామనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న స్థిరమైన విధానాలు, సులభతర పారిశ్రామిక విధానం, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. 'హైదరాబాద్కు రండి.. మీ ఉత్పత్తులు తయారు చేయండి.. భారత మార్కెట్తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలకు ఎగుమతి చేసేందుకు తెలంగాణను గమ్యస్థానంగా ఎంచుకొండి..' అని జపాన్ కంపెనీలను సీఎం తెలంగాణకు ఆహ్వానించారు. తెలంగాణకు జపాన్ మధ్య చక్కటి సంబంధాలున్నాయని, ఒసాకా బేలో సూర్యోదయం లాంటి కొత్త అధ్యాయం తెలంగాణలో ప్రారంభమవుతోందని ముఖ్యమంత్రి అభిప్రాయ పడ్డారు. తెలంగాణతో పాటు- ఒసాకా, ప్రపంచంతో కలిసికట్టుగా అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఐటీ-, బయో -టె-క్నాలజీ రంగాల్లో తెలంగాణ ఇప్పటికే ప్రత్యేకమైన గుర్తింపు సాధించిందని ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. వీటితో పాటు- ఏరోస్పేస్, ఎలక్ట్రానిక్స్, టెక్స్టైల్స్ రంగాల పరిశ్రమలకు ఉన్న అనుకూలతలను వివరించారు. హైదరాబాద్లో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ-'ని నిర్మిస్తున్నామని, ఎకో, ఎనర్జీ, స్మార్ట్ మొబిలిటీ, సర్క్యులర్ ఎకానమీపై ఈ సిటీ ఆధారపడుతుందన్నారు. జపాన్కు చెందిన మారుబెని కార్పొరేషన్తో ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ను ఏర్పాటు- చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ చుట్టూ 370 కిలోమీటర్ల రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లతో పాటు- ఆర్ఆర్ఆర్ కు ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) మధ్య ఉన్న జోన్లో ఎలక్ట్రిక్ వాహనాలు, ఎనర్జీ స్టోరేజ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్స్, ఏరోస్పేస్ పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందన్నారు. ఎగుమతులకు వీలుగా సమీప ఓడరేవుతో అనుసంధానించే డ్రై పోర్ట్ను తెలంగాణలో ఏర్పాటు చేస్తున్నట్లు- వివరించారు. మూసీ పునరుజ్జీవనంలో భాగంగా నది పొడవునా 55 కిలోమీటర్ల అర్బన్ గ్రీన్ వే అభివృద్ధి చేసేందుకు టోక్యో, ఒసాకా నగరాలను చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు. నైపుణ్యాల శిక్షణతో పాటు- నాణ్యత, క్రమశిక్షణకు అద్దం పట్టేలా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- ఏర్పాటు- చేశామని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అన్నారు. ఈ యూనివర్సిటీ- రాష్ట్రంలో ఉపాధి, వ్యాపార అవకాశాలను రెట్టింపు చేస్తుందన్నారు.

## ప్రజాసంక్షేమం లక్ష్యంగా నిర్ణయాలు

- ప్రజల జీవితాలు ప్రభావితం చేసేలా చర్యలు
- సివిల్ సర్వీసెస్ డేలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర

మిగతా 2లో..

## కెటిఆర్‌కు హైకోర్టులో ఊరట

- ఉట్నూరు కేసు కొట్టివేత



**హైదరాబాద్,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను న్యాయ స్థానం కొట్టివేసింది. గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు.

మిగతా 2లో..

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం

- గతంలో కొందరి ప్రయోజనాలే నెరవేరాయి
- మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం భట్టి



**ఖమ్మం,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే

మిగతా 2లో..

## మజ్లిస్ కోసమే పోటీకి భారాస దూరం

- ఏ ప్రాతిపదికన పోటీకి దూరంగా ఉన్నారో చెప్పాలి
- మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో భారాస ఎందుకు పోటీ చేయడంలేదో ఆ పార్టీ అధినేత కేసీఆర్ చెప్పాలని కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ చేయడం లేదో చెప్పాలన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్‌కు తమ పార్టీ కార్పొరేటర్లపై నమ్మకం లేదని.. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌కు వెళ్లొద్దని వారికి చెబుతున్నార న్నారు. మజ్లిస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆరోపించారు. ఆ మూడు పార్టీల నిజస్వరూపం బయట పెట్టాలనే భాజపా పోటీ- చేస్తోందన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తుందని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. భారాస, కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల కుమ్మక్కు రాజకీయాలను ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. హైదరాబాద్ నగరంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు పోటీ- చేయకుండా మజ్లిస్‌కు అండగా నిలబడుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికైన కార్పొరేటర్‌లను ఓటు- వేయకుండా బీఆర్ఎస్ బెదిరుస్తుందన్నారు. అత్యధిక ఓట్లు ఉన్నా ఏ ప్రాతిపదికన పోటీ- చేయడం లేదో చెప్పాలన్నారు. పచ్చి మతోన్మాద, రజాకారు మజ్లిస్‌కు సపోర్ట్ చేస్తున్న ఈ రెండు పార్టీలు సెక్యులర్ పార్టీలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో హైదారాబాద్

మిగతా 2లో..






## పసుపుబోర్డు ఘనత మాదే

- బోర్డు పనులు ఇంకా ప్రారంభించని కేంద్రం
- కాళేశ్వరంతో రాష్ట్రం దివాళా
- ప్రాణహిత చేవెళ్ల చేపట్టి వుంటే నిజామాబాద్‌కు నీరందేది
- నిజామాబాద్ రైతు మహోత్సవ సభలో మంత్రి ఉత్తమ్
- పామాయిల్ సాగుతో మంచి లాభాలన్న మంత్రి తుమ్మల

**నిజామాబాద్,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** పసుపు బోర్డు తెచ్చిన ఘనత తమదేనని, దానికోసం తాను పోరాటం చేశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బోర్డు ఏర్పాటు చేశారు కానీ ఇంకా పనులు ఎందుకు ప్రారంభించలేదని కేందరాన్ని ఆయన ప్రశ్నించారు. గత పదేళ్లలో ప్రాణహిత చేవెళ్లను పట్టించుకోలేదని విమర్శించారు. 22వ ప్యాకేజికి వెంటనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో..




## చైనా, అమెరికాల మధ్య సుంకాల వార్

- భారీగా పెరిగిన బంగారం ధరలు
- లక్ష మార్క్‌ను దాటిన తులం ధర

**న్యూఢిల్లీ,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** బంగారం కొనుగోలు సామాన్యులకు మరింత కష్టతరంగా మారనుంది. మార్కెట్ వర్గాల అంచనాల మేరకు రోజురోజుకి బంగారం ధరలు అకాశాన్ని తాకుతున్నాయి. తాజాగా బంగారం ధరకి మరోసారి రెక్కలు వచ్చాయి. 10 గ్రాముల బంగారం ధర పన్నులతో కలిసి అక్షరాల లక్ష రూపాయిలను తాకింది. సోమవారం ఒక్కరోజే బంగారం రూ.2,350 పెరిగింది. దేశంలో పసిడి ధర ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. అమెరికా-చైనా సుంకాల

మిగతా 2లో..



## చిన్న పిల్లల అక్రమ రవాణాపై సుప్రీం ఆగ్రహం

- ఆచూకీ లేకుండా పోయిన పిల్లలను కనిపెట్టండి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** దేశ రాజధాని ఏరియాలో ఇటీవల అదృశ్యమైన ఆరుగురు పిల్లలను రక్షించాలని ఢిల్లీ పోలీసులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సందర్భంగా పిల్లల అక్రమ రవాణాపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. చిన్నారుల అక్రమ రవాణాకు పాల్పడేవారిని చట్టం ముందు నిలబెట్టాలని, అలాంటి ముఠాలు ఈ సమాజానికి ఎంతో ప్రమాదకరమని హెచ్చరించింది. నవజాత శిశువులను

మిగతా 2లో..


## పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత

- ఇటీవలే ఆస్పత్రి నుంచి విడుదల
- సంతాపం తెలిపిన ప్రపంచ నేతలు
- ప్రధాని మోడీ, తెలుగు రాష్ట్రాల సీఎంల సంతాపం



**న్యూఢిల్లీ,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** వాటికన్ సిటీలో పోప్ ఫ్రాన్సిస్ సోమవారం ఉదయం మృతి చెందారు. కేథలిక్‌ల అత్యున్నత మత గురువు పోప్ ఫ్రాన్సిస్ (88) ఇటలీ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 7.35కు కన్నుమూశారు. ఆయన గత కొంత కాలంగా శ్వాసకోశ సమస్యలు, డబుల్ న్యూమోనియా, కిడ్నీ సమస్యలతో తీవ్రంగా బాధపడ్డారు. ఫిబ్రవరి 14 నుంచి ఆయన 38 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గత నెల డిశ్చార్జి అయ్యారు. ఆయన మృతి విషయాన్ని వాటికన్ వర్గాలు ధ్రువీకరించాయి. 2013లో పోప్ బెనిడెక్ట్ తర్వాత ఫ్రాన్సిస్

మిగతా 2లో..



## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టుల మృతి

**రాంచీ,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** జార్ఖండ్‌లోని బొకారో జిల్లాలో మావోయిస్టులు, భద్రతాబలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో 8మంది మృతిచెందారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందారు. సోమవారం తెల్లవారుజామున బొకారో జిల్లాలోని లాల్‌పానియా ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నరన్న సమాచారంతో సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 209

మిగతా 2లో..

## తెలంగాణను కాపాడుకోవడమే మన లక్ష్యం

- కెసిఆర్‌కు, కార్యాకర్తలకు మధ్య వారధిగా ఉంటా
- ఖమ్మం నుంచి ముగ్గురు మంత్రులున్నా సున్నా
- ఎమ్మెల్సీ కవిత వెల్లడి



**ఖమ్మం,ఏప్రిల్21(వార్త వేదిక సూర్య):** తెలంగాణను కాపాడటమే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ప్రథమ కర్తవ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి తెలంగాణను కాపాడే బాధ్యత బీఆర్ఎస్ పార్టీకే ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు, పార్టీ కార్యకర్తలకు వారధిగా ఉంటానని స్పష్టం చేశారు. సోమవారం జరిగిన

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**సీతఫలమండి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**

సికింద్రాబాద్,ఏప్రిల్ 21 (వార్త నివేదిక సూర్య): ఈ నెల 27వ తేదీన జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి పార్టీ పిలుపు మేరకు మరియు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి ఆదేశాల మేరకు సీతఫలమండి డివిజన్ ముఖ్య నాయకుల సమావేశంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ముఖ్య అతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా డివిజన్ బస్తీలో బస్తీ కమిటీ నాయకులు జెండా ఎగురవేసి ఉదయం 11 గంటల వరకు వరంగల్ జిల్లా ఏల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ గారి ప్రసంగం కోసం యావత్ దేశం ఎదురుచూస్తుందని అన్నారు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు కేసీఆర్ గారి సభను విజయవంతం చేయడానికి ప్రజలు తన ఇంటి పండుగగా భావించి సభకు రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నారాయణ శ్రీ చైతన్య కళాశాలలకు ఒకే ర్యాంకులు ఎలా వచ్చాయి?

**జేఈఈ మెయిన్స్ ర్యాంకులు అన్ని తప్పులు తడకగా ఉన్నాయి: లింగంగౌడ్**

సికింద్రాబాద్, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య): శనివారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ర్యాంకులన్నీ తప్పుడు తడకగా ఉన్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. నారాయణ,శ్రీ చైతన్య కళాశాలలకు చెందిన వారు ఒకే ర్యాంకులను మారుస్తూ చూపిస్తూ విద్యార్థులను మరియు తల్లిదండ్రులను మోసం చేశారని అన్నారు. 9,12 ర్యాంక్ లు మాకే వచ్చాయని శ్రీ



చైతన్య మరియు నారాయణ విద్యాసంస్థలు పోటా పోటీగా టీవీలలో పేపర్లలో పెద్దపెద్ద అడ్వర్టైజ్మెంట్ లు ఇస్తూ తల్లిదండ్రులను మరియు విద్యార్థులను పక్కదారి పట్టిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ గౌడ్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ పాల్గొన్నారు

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గండిపేట్(వార్త వేదిక సూర్య): పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ ప్రాజెక్టు మోతీ, శేరిలింగంపల్లి సిడిపివో కవిత , నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణిలు అన్నారు. శేరిలింగంపల్లి నార్సింగి సెక్టర్-1 సెంటర్ లోని బీఆర్ అంబేద్కర్ భవన్‌లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు మోతీ, శేరిలింగంపల్లి సిడిపివో కవితలు హజరైయ్యారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 8 నుంచి 22వ తేదీ వరకు కొనసాగు తుందన్నారు. పోషణ పక్వాడా మొదట వెయ్యి రోజులపై దృష్టి పెడుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో అవగా హన పెంచడానికి, సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించ డానికి ఒక శక్తివంతమైన వేధికగా ఉద్భవించిం దన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రసాన, అక్షరాభ్యాసం చేయించామన్నారు. గర్భిణీలకు కూరగాయల, ఆకూకురల, పండ్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమలో ఆర్‌పి జాను, సూపర్‌వైజర్స్, అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.



## సైబర్ నేరాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పేట ఎస్ఐ శంకర్**

పెద్ద శంకరంపేట్, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉండాలని ఎస్ఐ శంకర్ సూచించారు. సోమవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ దగ్గర సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా ఎస్ఐ



మాట్లాడుతూ ఆన్లైన్లో జరుగుతున్న మోసాల గురించి బెట్టింగ్ యాడ్స్ గురించి ప్రజలు ఎలా మోసపోతున్నారు వాటికి సంబంధించిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు.. ఐపీఎల్ లో యువత బెట్టింగ్ పెట్టి చాలామంది మోసపోయి వారి డబ్బులను కోల్పోతున్నారు అన్నారు.. వేసవి సెలవులలో పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## నార్సింగి మున్సిపాలిటీ వట్టినాలుపల్లిలో జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి చౌరస్తా వద్ద జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వట్టినాగులపల్లి చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ జై బాపూ, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు,



స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివద్ధిని అదే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా చూడాలన్నారు.

దేశంలో బీజేపీ ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నిం టిని నిర్వీర్యం చేస్తూ అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల పార్టీ అధ్యక్షులు అశోక్‌యాదవ్, నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్, మైలారం ప్రదీప్ కుమార్,కౌన్సిలర్లు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో నిర్విరామంగా సేవలందించిన ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ

**విద్యార్థులపై చూపిన శ్రద్ధ, బాధ్యతాయుతమైన తీరు అందరికీ ఆదర్శం**

మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 21 (వార్త నివేదిక సూర్య): రాజేంద్రనగర్ మండలంలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్థానిక పెద్దలు, దత్తు, జైపాల్, కృష్ణ గౌడ్, డాక్టర్ కృష్ణ, కుర్మయ్య, గట్టయ్య, వెంకట్ సాగర్, రాజు, నవ యువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్‌లను సోమవారం శాలువాతో సత్కరించారు. ఈ సత్కారాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ చేతుల మీదుగా నిర్వహించారు. పదవీ విరమణ కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించడంలో వారు చేసిన సహకారం గుర్తించి, చిన్నగా సత్కారం చేసినట్లు బాలకృష్ణ తెలిపారు.క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి మాట్లాడుతూ ప్రధాన ఉపాధ్యాయులు బాలకృష్ణ విద్యా రంగంలో అనేక సంవత్సరాల పాటు నిర్విరామంగా సేవలం దించారు.

ఆయన విద్యార్థులపై చూపిన శ్రద్ధ, బాధ్యతాయుతమైన తీరు అందరికీ ఆదర్శంగా నిలుస్తుంది. ఇలాంటి సేవా మనోభావం కలిగిన గురువును మా ప్రాంతానికి దక్కిన వరంగా భావిస్తున్నాం. పదవీ విరమణ అనంతర జీవితం ఆయనకు ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, మహేశ్వర్, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ సహకారంతో రాజేంద్రనగర్ నియోజకవర్గ మణికొండ మున్సిపాలిటీలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు జితేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ కస్తూరి నరేందర్‌తో పాటు గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకోని రాజ్యాంగ పత్రులతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించాలన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలని, అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, యాలాల నరేష్, మాజీ కౌన్సిలర్ కొంగండ లక్ష్మీనారాయణ, ముత్యాలు, పురుషోత్తం, తాజుద్దీన్, శ్రీరాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, యూత్ అధ్యక్షులు కస్తూరి సతీష్, మైనార్టీ అధ్యక్షుడు షేక్ హాజీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కుమార్, బాల్‌రెడ్డి, లక్ష్మీశ్రీ, నాయకులు




ఏరోళ్ల రాజు, రవికాంత్, పాపం రమేష్, రవికాంత్, శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరా, ప్రభావతి, సావిత్రి, పద్మావతి, లక్ష్మణ్, కస్తూరి పవన్, కస్తూరి భరద్వాజ్, నాగరాజు, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి-అల్కాపూర్ రోడ్డు మూసి వేయడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కేంద్ర మంత్రికి వివరించిన గర్వా అసోసియేషన్ సభ్యులు**

గండిపేట్(వార్త వేదిక సూర్య): కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను గర్వా అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌లు మర్యాద పూర్వకంగా సోమవారం కలిశారు. నార్సింగి-అల్కాపూరి కాలనీ కనెక్టివిటీ దారి మూసి వేత విషయమై మంత్రికి వినతిపత్రం అందజేశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆర్మీ అధికారులు నార్సింగి రేడియల్ రోడ్డు నుంచి అల్కాపూర్ టౌన్‌షిప్‌కు వెళ్లే దారి పూర్తిగా మూసి వేసి రాకపోకలు లేకుండా చేస్తారని వివరించారు. చాలా కాలనీలకు కనెక్ట్ అయ్యే రోడ్డు మూసివేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐదు కిలోమీటర్ల దూరం చుట్టీ రావాల్సిన పరిస్థితి ఉందన్నారు. రోడ్డు మూసివేయడంతో దూరం పెరగడంతో పాటు సమయం వృథా అవుతుందన్నారు. ఈ రోడ్డును పునరుద్దరిస్తే అల్కాపూర్ టౌన్‌షిప్ కాలనీతో పాటు పలు కాలనీలకు సంబంధించిన వేలాధి మంది ప్రజలకు




ఉపయుక్తంగా మారుతుందని మంత్రికి వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి అతిత్వరలో అధికారులతో చర్చించి రోడ్డు తెరిచే విధంగా చూస్తామని హామీ ఇచ్చారన్నారు. గర్వా వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్‌తో పాటు మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌లు ఉన్నారు.

## రెచ్చిపోయిన దొంగలు

**ఇంట్లోకి చోరబడి బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లారు**

గండిపేట్(వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగలు రెచ్చిపోయారు. కారులో వచ్చి కత్తులతో చంపుతామని బెదిరించి నగదు, బంగారాన్ని ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ సన్‌సిటీలోని పిఅండ్‌టి కాలనీలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది. సంఘటన స్థలాన్ని రాజేంద్రనగర్ ఏసీపీ టి.శ్రీనివాస్ సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను సేకరించారు. క్లూస్ టీమ్‌తో ఆధారాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్‌సిటీ ప్రాంతంలో జాకీర్ ఆలీ తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. సోమవారం ఉదయం 9.30 ప్రాంతంలో తెలుపు రంగు షిఫ్ట్ వాహనంలో ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు జాకీర్ ఆలీ ఇంటి డోర్‌ను కొట్టడంతో వారు బయటకు



వచ్చారు. ఈ సమయంలో కారులో వచ్చిన నలుగురు మాస్క్‌లు ధరించి ఇంట్లోకి ప్రవేశించారు. కత్తులతో చంపుతామని బెదిరించారు. అనంతరం అల్మారా తెరవాలని, డబ్బులు ఎక్కడ ఉన్నాయో చెప్పాలని బెదిరించారు. ప్రాణభయంతో జాకీర్ ఆలీ భార్య అల్మారాను తెరిచింది. దీంతో గుర్తు తెలియని దుండగులు దాచిన ఆరు తులాల బంగారం, 20 తులాల సిల్వర్, 20 వేల నగదు తీసుకోని నిమిషాల వ్యవధిలో పరారైయ్యారు. బాధితులు తేరుకోని ఇంటి బయటకు వచ్చి అరవడంతో చుట్టు పక్కల వారు గమనించి విషయాన్ని తెలుసుకున్నారు. దీంతో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు రంగంలోకి దిగి ఆధారాలను సేకరించారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. నిందితులను పట్టుకుంటామని ఏసీపీ శ్రీనివాస్ తె లిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల సమస్యలు తెలుసుకోని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాము

**- మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారాలు చూపిస్తున్నామని మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ గంధంగూడ కె.కెనగర్-2 గేటు వద్ద డ్రైనేజీ నిండుకోని స్థానికులు ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లమన్నారు. ఆయన స్పందించి సిబ్బందిని పంపించడంతో డ్రైనేజీ క్లీయర్ చేయించామన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని వాటిని అధికారుల వద్దకు తీసుకువెళ్లి పరిష్కరిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, మదర్ తదితరులున్నారు.



## భూభారతితో రైతుల భూ సమస్యలు దూరం

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి..**

పెద్ద శంకరంపేట్, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య): పెద్ద శంకరంపేట లో ఈనెల 22వ తేదీన నిర్వహించబోయే భూభారతి సదస్సును విజయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేట లోని తాసిల్దార్ కార్యాలయం లో అధికారులకు పలు సూచనలు చేశారు..భూభారతి రెవెన్యూ చట్టంతో మండల రైతులకు భూ సమస్యల పరిష్కారం తప్పుతాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు రేపు మండలంలోని రైతు వేదికలో అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే భూభారతి అవగాహన సదస్సుకు నిర్వహిస్తారని తెలిపారు. భూభారతి సదస్సుకు అధిక సంఖ్యలో రైతులను హాజరు పరిచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.. భూభారతి సదస్సు నిర్వహిస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో పేట తాసిల్దార్ శ్రీనివాస్. ఆర్ఐ రమేష్.. మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి గంగారెడ్డి బక్కారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి కుంట్ల రాములు రజన్ గౌడ్ అనంతరావు తదితరులు పాల్గొన్నారు..

## భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**- హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి మహాస్వామి..**

**అలరించిన సాంస్కృతిక చిన్నారుల కృత్యాలు**

పెద్ద శంకరంపేట, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య): పెద్ద శంకరంపేట్... భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి మహా స్వామి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలో శ్రీ సీతారామచంద్రస్వామి పునః ప్రతిష్ట విగ్రహ మహోత్సవాలలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. అనంతరం మాట్లాడుతూ





భారతీయ సనాతన ధర్మాన్ని ప్రస్తుతం ప్రపంచం మొత్తం పాటిస్తున్నాయన్నారు.. భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని మన యొక్క పండుగ విశిష్టత గురించి ఆయన వివరించారు.. మన పండుగలు శాస్త్ర యుక్తంగా తిథి ప్రకారం వస్తాయని పండుగల యొక్క విశిష్టత గురించి వివరించారు. మానవజన్మ ఎంతో గొప్పదని జీవితాన్ని సార్థకత చేసుకోవాలని అన్నారు.. ప్రస్తుతం మానవులు తప్పులు చేస్తున్నారని మన సనాతన ధర్మాన్ని కాపాడుకోవడంతోపాటు భవిష్య తరాలకు కూడా మన పండుగలను మన సంస్కృతిని సాంప్రదాయాలను వివరించాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




# భూభారతి చట్టం రైతుల పాలిట వరం

**- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**బొమ్మలరామారం, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** భూభారతి చట్టం రైతుల పాలిట గొప్ప వరమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం పై అవగాహన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో లిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి భూభారతి చట్టం పోస్టర్ ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ..భూ భారతి చట్టం రైతుల చట్టం, భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు.ప్రతి వ్యక్తికి ఆధార్ లాగా ప్రతి భూమికి భూదార్ ని చెప్పారు.భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ ,భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా



చేసుకుంటే వాటిని రద్దు చేసేలా CCLAకి అధికారాలు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ తెచ్చమని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మద్రైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్, కు అప్పీలు చేసుకొని పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు అన్ని సేవలు గ్రామంలోని అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా ఉపయోగపడుతుందన్నారు.

ధరణి వల్ల రైతులు భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త ఆర్ఓఆర్ చట్టం భూభారతితో సులభంగా పరిష్కారం అవుతుందన్నారు. ధరణి రిజిస్ట్రేషన్ లో పొరపాటు జరిగిన సరిదిద్దుకునే అవకాశం ఉండేది కాదని రైతులు పేదలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చేదని అన్నారు. ధరణి అన్నదమ్ములు కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు పెట్టిందని విమర్శించారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం మొత్తం పారదర్శకంగా ఉంటుందన్నారు. రైతులు, ప్రజలందరూ భూభారతి చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శోభ, మండలాధికారులు, వివిధ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 29న కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**మోత్కూరు,ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల సాధనకై,ఏప్రిల్ 29న సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి జిల్లా కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు జరిగే పాదయాత్ర - మహాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయ్యాలని, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి కోరారు. సోమవారం నాడు సిపిఎం పార్టీ మండల,పట్టణ కమిటీల సమావేశం రైతు సంఘం జిల్లా నాయకులు పైళ్ల యాదిరెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు కూరేళ్ళ నర్సింహా అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న బునాది కాల్వ, పనులను నిధులు మంజూరైన పనులు చేయించడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని ఆరోపించారు. పాలకులు మారుతున్నా ,పాలన తీరు మారడం లేదని,, ప్రజాసమస్యల పై సమగ్ర ప్రణాళిక లేక, అనేక సమస్యలు పెండింగ్ ఉంటూ ఏండ్ల తరబడి కాలయాపన




చేస్తున్నారన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయడంలో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ నినాదం అభాసుపాలైందన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ భృతి, కనీస రైతంగానికి మద్దతుధర, నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపు, దారిద్య నిర్మూలన, లాంటి కేంద్ర బీజేపీ మాటలు నీటిమూటలే అయ్యాయని విమర్శించారు. మోత్కూరు లో 30 పడకల ఆసుపత్రి,,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,లాంటి అనేక సమస్యలు ఉన్నా పాలకులు మారిన మూడు దశాబ్దాలు దాటిన పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ సిపిఎం నేనని అన్నారు. ప్రజా సమస్యల సాధనకై ఈ నెల 29"న జరిగే మహా ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, , పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, ,మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్,, కురిమేటి యాదయ్య,, మెతుకు అంజయ్య, ,పిట్టల చంద్రయ్య, ,కందుకూరి నర్సింహా, పానుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి జిల్లా కేంద్రంలో ఇన్నోవేషన్ కేంద్రం ప్రారంభం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఏప్రిల్ 21(వార్తా వేదిక సూర్య):** ఓల్డ్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ డే ను పురస్కరించుకొని టీజీఐసీ వారు యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ హోస్ట్ ఇన్స్టిట్యూట్ గా గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ ని ఎంచుకుని, అక్కడ నూతన కేంద్రం ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ హోస్ట్ ఇన్స్టిట్యూట్లో ఇనాగ్రేన్సేషన్ డే ను వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితీ, క్రీడలు, యువజన శాఖ అధికారి ధనుంజయ, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, సత్యనారాయణ సైన్స్ టీచర్ మరియు గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపల్ బి హరికృష్ణ తదితరులు పాల్గొని తమ విలువైన సలహాలు సూచనలు మరియు ఇన్నోవేషన్ యొక్క ఆవశ్యక ఈ ప్రస్తుత కాలంలో ఎంతుందో పిల్లలకు తెలియజేశారు. ముఖ్యంగా డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సాహితీ ఇన్నోవేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలని ఎలా సృష్టించుకోవచ్చు మరియు దాని అవసరం ఈ ప్రస్తుత కాలంలో ఎంత ఉందో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాటు యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించిన గ్రాస్ రూట్ ఇన్వేటర్స్ కుంచాల



శివకుమార్, జి కృష్ణ కాంత్, ఎం.అమరేందర్ పోతురాజు కృష్ణ నవీన్ కుమార్, మోడల్ స్కూల్ టీచర్ వారు హాజరై తమిళ్ ఆవిష్కరించిన ఆవిష్కరణలపై వాళ్లు ఎదుర్కొన్న చాలెంజెస్ అలా అని దాన్ని ఎలా అధిగమించొచ్చు అని యువతరానికి పరిసాటి



ఐటిఐ స్టూడెంట్స్కి వివరించారు. అలాగే తమ చుట్టూ ఉండే సమస్యలను గుర్తించి వాటికి వారి ఆలోచనతో ఒక సొల్యూషన్ తీసుకొని రావడమే ఒక ఇన్నోవేషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఇన్వేటర్లతోపాటు ఐటిఐ కాలేజ్ స్టూడెంట్స్ మరియు సిబ్బంది హాజరయ్యారు.

# ఈనెల 24న పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**రాష్ట్ర ప్రభుత్వం మదర్ డైరీకి 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేన ఇచ్చి ఆదుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి డిమాండ్**

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ప్రోత్సాహకాన్ని ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి నేటి వరకు రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సోమవారం రోజున ఆత్మకూర్ మండలం కూరెళ్ల, పల్లెర్ల గ్రామాల్లోని మదర్ డైరీ పాల కేంద్రాల వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. తక్షణమే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒక బిల్లు పెండింగ్ లో ఉన్న దాన్ని విజయ డైరీ సంస్థ వెంటనే చెల్లించాలని అన్నారు. నష్టాల పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను విక్రయించొద్దని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాలని కోరారు. సబ్సిడీపై దాణ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు.

పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని అన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు ఒంటిపెంటి గోపాల్ రెడ్డి, వేముల బిక్షం, ఎరుకల స్వామి, ఎరుకల యాదయ్య, కొమ్ముయిగూడెం యాదయ్య, నాయని కృష్ణారెడ్డి, బండి స్వామి, నోముల సుదర్శన్, నరసయ్య, కూరేళ్ల స్వామి, తండ మల్లేష్, గరిశకోట యాదగిరి, కన్నెబోయిన స్వామి, ఎండి షకీల్, జినుకల యాదయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24న పాల రైతుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలి: బాలరాజు గౌడ్

**మోత్కూరు,ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** పాల రైతులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ప్రభుత్వం ప్రకటించిన 5రూపాయల ప్రోత్సాహకాన్ని వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ సహాయ కార్యదర్శి కోమటి చంద్రారెడ్డి లు.రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో విజయ పాలడైరీ కేంద్రం వద్ద రైతులతో కలిసి ఈ నెల 24న రైతు సంఘం ఆధ్వ ర్యంలో ఆలేరులో జరిగే పాల రైతుల రాష్ట్ర సదస్సు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించాల్సి నిబంధనలు ఉన్నప్పటికీ.. మదర్ డైరీకి సంబంధించి ఐదు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.నష్టాల



పేరుతో మదర్ డైరీ సంస్థ యొక్క ఆస్తులను ప్రభుత్వం విక్రయించొద్దని, రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు గ్రాంట్స్ రూపేనా ఇచ్చి మదర్ డైరీ ని ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందన్నారు. సబ్సిడీపై పశువుల దాణ"ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, పాడి గేదెలకు, పాడి రైతులకు బీమా సౌకర్యం కల్పించి ప్రభుత్వమే ఆ బీమా మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఆలేరులో జరిగే రాష్ట్ర సదస్సులో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం నాయకులు దడిపల్లి ప్రభాకర్, పబ్బు మత్స్యగిరి, ముక్కాముల నర్సయ్య ,జక్కుల వెంకన్న, దడిపల్లి సుదర్శన్, బంధం విజయేందర్ రెడ్డి, ముక్కాముల రవి, నల్లబోలు మత్స్య గిరి, పలుసం నర్సయ్య , మత్స్య గిరి, మచ్చ పకీర్, పబ్బు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, పిట్టల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

**బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలి**

**మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**గట్టుప్పల, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** గట్టుప్పల మండల బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో 27. న వరంగల్ లో నిర్వహించబోయే రజతోత్సవ బిఆర్ఎస్ బహిరంగ సభకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావలని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ కు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా రాజగోపాల్ రెడ్డి మునుగోడు లో ఏ ఒక్క అభివృద్ధి పని మొదలు పెట్టలేదని మంత్రి పదవి మీద శ్రద్ధ అభివృద్ధి మీద లేదని విమర్శించారు. వరంగల్ బిఆర్ఎస్ సభ పోస్టర్ ఆవిష్కరించి 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ అవ్వరి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మద్ది ప్రవీణ్ రెడ్డి ,గోరేగే సత్తయ్య, చేరుపల్లి భాస్కర్, కుందే వెంకటేష్, బండారూ చంద్రయ్య, శ్రీషేలం, శంకర్, నర్సింహ, హనుమంతు, కర్నాటి అశోక్ , బరిగెల లింగయ్య, ఐలయ్య, అంజయ్య, కిషోర్, నగేష్ లక్ష్మయ్య జగన్ ,శ్రీనివాస్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు





# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**వలిగొండ, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ మేనల్లుడు ఉదయ్ రాజ్, అమూల్యల రిసెప్షన్ సోమవారం కర్మన్ ఘాట్ లోని శివారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్ధన్ రెడ్డి, నరసయ్య గూడెం మాజీ సర్పంచ్ తుమ్మల దామోదర్, ఆరూరు మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల మధు, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గౌడ సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, తుమ్మల పద్మనాభం, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల మురళి, తుమ్మల సంతోష్ కుమార్, కాంగ్రెస్ యూత్ నాయకులు ఎలిమినేటి సంతోష్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏఐవైఎఫ్ జిల్లా రెండో మహాసభను విజయవంతం చేయండి

**వలిగొండ, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** ఈనెల 29న జరిగే ఏఐవైఎఫ్ జిల్లా రెండవ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహాచారి, సుద్దాల సాయికుమార్ లు సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలు యాదగిరిగుట్ట పట్టణంలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దేశాన్ని క్యాన్సర్ లాగా పట్టి పీడిస్తున్న అవినీతి లంచగొండి తనాన్ని రూపుమాపడానికి అవినీతి అంతం - ఏఐవైఎఫ్ పంతంగా



శపథం చేసి నిర్విరామ పోరాటాలను కొనసాగిస్తున్నదాని, విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం పదివేల కిలోమీటర్లు సైకిళ్లపై రాష్ట్రం నలువైపుల జాతా నిర్వహించిందని. ప్రాణాంతక గుట్కా, పాన్ పరాగ్‌ల, నిషేధం కోరుతూ గుట్కా తినకు - గుటుక్కు మనకు అని ప్రచారోద్యమంతో పోరు సల్పిందని వారు అన్నారు. గుండాయిజం రౌడీయిజం నశించాలని, నైతిక విలువలు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఫ్యాక్షనిస్టులకు సీట్లు ఇవ్వొద్దు - ఓట్లు వెయ్యొద్దు అనే సామాజిక బాధ్యతను యువతకు గుర్తు చేస్తూ ప్రచారం, ఆందోళనలు నిర్వహిస్తుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడిగే సుదర్శన్, పవన్ కుమార్, నరేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతోనే ఏకాగ్రత సాధ్యం...

**బొమ్మలరామారం, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** ధ్యానం తోనే ఏకాగ్రత సాధ్యమని పిఎసిఎస్ చైర్మన్ గూదె బాల నరసయ్య , మాతృశ్రీ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ముమ్మడి శ్రీశైలం అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మాతృశ్రీ గ్రామర్ హై స్కూల్ లో హార్ట్ ఫుల్ నెస్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధ్యానంతో మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత అలవాటు అవుతుందన్నారు. మానసిక రుగ్మతలను




దూరం చేస్తూ మనసును జయించవచ్చు అన్నారు. నేటి సమాజంలో అనేక మానసిక ఒత్తిడిలను ధ్యానం ద్వారా ప్రశాంతతను పొందవచ్చు అన్నారు. అనంతరం శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు ధ్యాన పద్ధతులను వివరించారు. అంతకుముందు కళ్లకు గంతలు కట్టుకున్న చిన్నారులు స్పర్శ ద్వారా వస్తువులను, నోట్లపై రాసిన అంకెలు, మనుషులను గుర్తించి రంగులను చెప్పడం చూపరులను ఆకర్షించాయి. మూడు రోజులపాటు జరిగే ద్యానోత్సవ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్విని చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాతృశ్రీ హై స్కూల్ సిబ్బంది, హార్ట్ ఫుల్ నెస్, శ్రీరామచంద్ర మిషన్ వాలంటరీలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 21/04/2025, సోమవారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 23,71,649 /-**

**శ్రీ స్వామి వారికి 1260 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 63,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 86,100/- |
| కైంకర్యములు | - | 2,001/- |
| సుప్రభాతం. | - | 8,500/- |
| బ్రేక్ దర్శనం. | - | 52,200/- |
| వ్రతాలు | - | 69,600/- |
| వాహన పూజలు | - | 5,400/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 14,000/- |
| పాతగుట్ట | - | 23,660/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,75,000/- |
| యాదఋషి నిలయం | - | 60,444/- |
| సువర్ణ పుష్పార్చన | - | 53,076/- |
| శివాలయం | - | 9,000/- |
| శాశ్వత పూజలు. | - | Nill |
| పుష్కరణి | - | 550 /- |
| ప్రసాదవిక్రయం | - | 5,84,970/- |
| లాకర్స్ | - | 120/- |
| అన్నదానం | - | 6,228/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 8,95,000/- |
| ఇతరములు | - | 12,800/- |








## పల్లెర్ల గ్రామంలో బడి బాట కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల గ్రామంలో బడి బాట కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు గ్రామంలోని విద్యార్థులు కొత్తగా చేరే విద్యార్థుల వారి ఇంటి వద్దకు వెళ్లి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఊరు వాడ తిరుగుతూ వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలందరినీ పనిలో కాకుండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక , ఉన్నత పాఠశాల లో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తువులు అందజేయడంతో పాటు ఉత్తమ విద్యను అందిస్తుంది అన్నారు. ఉత్తమ విద్యతో పాటు కంప్యూటర్ విద్యా, అమ్మాయిల ఆత్మ రక్షణ కోసం కరాటే ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు యువకులు మేధావులు గ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందజేస్తూ సహకరించాలని కోరారు. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదివే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నరసయ్య,జెట్ట రవీందర్, నాగమల్లు, పల్లె శంకర్,ఎండి శమిమ్,శేఖర్, త్యాగరాజుచారి,విజయ,సమీరా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ భవిత సెంటర్లో అవగాహన సదస్సు

**వలిగొండ, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గల భవిత సాహిత్య విద్య వనరుల కేంద్రంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా అదేశాలనుసారం మనొన్యాయ్ కార్యక్రమంలో భాగంగా ససోమవారం లీగల్ వాలంటీర్ లు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కురిమేటి



యాదయ్య లు కలిసి విద్యార్థులకి, వారి తల్లిదండ్రులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వలిగొండ మండల విద్యాధికారి సుంకొజు భాస్కర చారి హాజరయ్యారు. ఈ సదస్సులో భవిత సెంటర్ ద్వారా మానసిక, శారీరక వికలాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, సదుపాయాలను తెలియజేశారు. విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చూడాలని, విద్యార్థులకి ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, సైకలాజికల్ తో వారి మేధస్సు మెరుగు పడటం కోసం ఉపయోగ పడుతుందని తెలియజేశారు. అదేవిధంగా న్యాయ సేవా అధికార సంస్థ పనితీరు, విద్యాహక్కు చట్టం, వికలాంగుల హక్కులు, తదితర అంశాలపై వారి తల్లిదండ్రులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ రిసోర్స్ పర్సన్ లు సుర్వి సుజాత, కమల విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామన్నపేట,ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని నీర్నెముల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2002-03 లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ అంతంత మాత్రమే సదుపాయాలు ఉన్న నాటి రోజుల్లో చదువుకున్న విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉండటం తమకు గర్వకారణంగా ఉందన్నారు. 22 ఏళ్ళ తరువాత కూడా తమను గుర్తుంచుకొని సత్కరించడం ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోతరాజు వెంకటేశ్వర్లు, బేతోజు రాణి, వెంకన్న, శ్యామ్ సుందర్ మరియు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**వలిగొండ, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన సుంకరి రామలింగం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా హాస్పటల్ ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ



ఎంపీటీసీ నోముల మల్లేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ కందుల నరేష్, సిరికొండ జహంగీర్, కందుల నరసింహ, దుబ్బ మహేష్, కొమ్ము రాజు, సుక్క పోచయ్య, గంధమల్ల పోచయ్య, కందుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం

### పాల్గొన్న ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య
### - హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** భూ భారతి చట్టంతో ఎంతోకాలంగా ఇబ్బందులు పడుతున్న సమస్యలకు చక్కని పరిష్కార మార్గం లభించిందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య తెలిపారు. సోమవారం బొమ్మల రామారం, రాజ పేట మండలాలలో పర్యటించి ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సు లలో పాల్గొన్నారు. బొమ్మల రామారం మండల కేంద్రంలోని రెవెన్యూశాఖ అధ్వర్యంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి ఒక్కరికి హక్కు కల్పించాలని గొప్పఉద్దేశంతో ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టి అవగాహన కల్పిస్తున్నామన్నారు. గతంలో భూమి సమస్యలు అధికంగా ఉండేవని, సమస్యలు పరిష్కారం కాక కోర్టుల చుట్టూ తిరిగి డబ్బుతో పాటు సమయం వృధా అయ్యేదన్నారు. భూభారతి తో ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా పేరుకుపోయిన పలు సమస్యలకు పరిష్కారం చూపాలని, నిజమైన రైతుకు మేలు చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు.

భూ భారతి ద్వారా నేడు సమస్యలకు పరిష్కారం లభించనున్నదన్నారు. అవగాహన పొందిన వారు మీ గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి భూ సమస్యలు సులభతరంగా పరిష్కరించుకునే విధంగా కృషి చేయాలన్నారు. రైతులకు ప్రభుత్వం భూ భారతి చట్టంతో పెద్ద పీఠ వేసిందన్నారు. రైతుల భూ సమస్యలు మార్పులు చేర్పులు, మ్యుటేషన్, ఇతర సమస్యలకు ఈ భూభారతి చట్టం ఉపయోగపడుతుందన్నారు. భూ సమస్య లేని గ్రామాలు ఇకపై ఉండవన్నారు. భూమిపై యజమాన్యుడికి



సర్వహక్కులు భూభారతి చట్టం కల్పించనున్నదన్నారు. ముఖ్యమంత్రి సుదీర్ఘంగా దృఢమైన ఆలోచన చేసి ఈ చట్టాన్ని తీసుకొచ్చినందుకు రుణపడి ఉంటామన్నారు. ప్రతి మనిషికి ఆధార్ మాదిరిగానే భూమి ఉన్న ప్రతి ఒక్కరికి భూధర్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూ సమస్య పై ఒక వ్యక్తి చేసుకున్న దరఖాస్తు దానిలో కబ్జా జరిగినా, పట్టా ఇతరుల పేరు మీద నమోదు అయినా, దాన్ని పరిష్కారం కు గతంలో ధరణి లో లేనందున కోర్టుకు పంపడం జరిగేదన్నారు. అక్కడ కూడా కొన్ని సమస్యలు రకరకాల సమస్యలతో పరిష్కారం కాకపోయేవని, ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా ఇబ్బందులు పోతాయన్నారు. ఇక నుండి ప్రతి డిసెంబర్ మాసంలో రెవెన్యూ రికార్డుల లో నమోదు చేయడం జరుగుతుందన్నారు.

సెక్షన్ 12 ప్రకారంగా పహాని పొందవచ్చని, సెక్షన్ 4 ప్రకారం తప్పులు సరిదిద్దడం జరుగుతుం దన్నారు. భూ భారతి అప్పిలేట్ అధికారిగా ఆర్డిఓ ఉంటారని, ఏమైనా భూ సమస్యల పై అన్యాయం జరిగితే ఆర్డిఓ సవరించి చట్టం ద్వారా న్యాయం జరిగేలా చేస్తారన్నారు. భూ భారతి రైతులకే ధైర్యం కాదని అధికారులకు కూడా భూ సమస్య పరిష్కరమయినందుకు సంతృప్తి



కలుగుతుందన్నారు. ప్రజలు భూ సమస్యల వల్ల కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ఏమైనా భూ సమస్య ఉంటే ఇకనుండి సులభతరంగా పరిష్కరించుకోవచ్చని, స్థానిక తహసిల్దార్ పరిధిలో కాకపోతే ఆర్డీవో పరిధిలో పరిష్కారం జరుగుతుందని, ఆర్డీవో పరిధిలో కూడా పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తారని, కలెక్టర్ స్థాయిలో కూడా కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కారం అవుతుందన్నారు. భూభారత్ చట్టం అప్పీల్ ను తీసుకురావడం ద్వారా పేదలకు తప్పనిసరిగా న్యాయం జరుగుతుందన్నారు.

నిజమైన నిరుపేదల అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. ఈ అవగాహన సదస్సులో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, బొమ్మల రామారం, రాజాపేట తహసిల్దార్లు శ్రీనివాసరావు,అనిత, ఎంపీడీఓలు త్రివిక్రమ్, నాగవాణి, ప్రత్యేక అధికారులు జ్యోతి కుమారి, శాంత కుమారి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై ఊరూరా అవగాహన కల్పించాలి

**ఈ చట్టం పూర్తిగా రైతుల భూ వివాద పరిష్కార చట్టం**

**భూభారతి చట్టం దేశానికే ఆదర్శం**

**ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్**

**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భూభారతి చట్టం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుం దని, ఇది పూర్తిగా రైతుల చట్టం, పేదలకు, రైతులకు భూ వివాద పరిష్కారం చేయుటకు అండగా ఉండేదుకు ప్రభుత్వం తీసుకవచ్చిందని అలాగే ఊరూరా ప్రతీ మండలంలో ప్రతీ గ్రామాల్లో జిల్లా కలెక్టర్లు మండల అధికారులు గ్రామ పంచాయితీ అధికారులు భూభారతిపై అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలకు అర్థం అయ్యేలా చట్టం అమలు లాభాలు ప్రతి ఒక్కరికి వివరించాలి మునుపటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి లో అవకతవకలు తప్పులు రైతులకు పేదలకు అన్యాయం జరిగిందని,ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఎలాంటి అవకతవకలు తప్పులు దొర్లకుండా అందరికి న్యాయం చేయాలని ఈ భూభారతి చట్టాన్ని తీసుకవచ్చిందని జూన్ 2 వరకు రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో పూర్తిగా అమల్లోకి వస్తుందని,ఈ ప్రభుత్వం ఏం చేసినా ప్రజా శ్రేయస్సు కోసమే అని ఆయన అన్నారు.



## రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**మోత్కూరు, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):**
ఈ నెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగే బి.ఆర్.ఎస్. రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని బి.ఆర్. ఎస్.మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి లు అన్నారు. సోమవారం నాడు మోత్కూరు మండలం పొడిచేడు బి.ఆర్. ఎస్ గ్రామశాఖ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ గ్రామ బి.ఆర్. ఎస్ అధ్యక్షుడు బోయినపల్లి సైదులు అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించి 25సంవత్సరాలు అవుతున్న క్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన బహిరంగ సభకు పార్టీ నాయకులు సైనికుల్లా పనిచేసి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా చేసి విజయవంతం చేయాలని కోరారు

ఈ సమావేశంలో మాజీ రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోంమల్లు సర్పంచ్ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య మాజీ ఎంపీటీసీ పానుగుల్ల విష్ణు మూర్తి ,అంబటి సైదులు, మహేష్ మెట్టు వీరస్వామి, నల్ల యాదగిరి, మల్లం సైదులు ,సలిగంజి సుధాకర్, జిట్టస్వామి, మెట్టు జానమ్మ తదితరులు పాల్గొన్నారు.

**పట్టణం కమిటి ఆధ్వర్యంలో ...**

ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించే బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా బి.ఆర్.ఎస్ సైనికులుకలిసికట్టుగా విజయవంతం చేయాలని బి.ఆర్.ఎస్ మోత్కూరు పట్టణ శాఖ అధ్యక్షులు జంగ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలో 1,2 వాడు పరిధిలో వార్డు సమావేశాలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, స్థానిక బి.ఆర్.ఎస్.నాయకులు మరి అనిల్ కుమార్, బోడ శ్రీనివాస్, పురుగుల మల్లయ్య, అన్నం దాసు విద్యాసాగర్, మర్రి ఆనందం, కట్ట ఇంద్ర జ్యోతి, దబ్బే టీ శైలజ, గుంటి దేవా, బొడ్డుపల్లి సతీష్, మర్రి రాము, చేతరాశి వెంకన్న, కల్వల శోభన్ బాబు, రొయ్యల కారి వెంకన్న, గోరంట్ల సాయి, కురిమిళ్ళ నరేష్, బొడ్డుపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాటిపాములలో జరిగే మంత్రి సభను విజయవంతం చేయండి



**మోత్కూరు, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):**
తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో ఈ నెల 22 న, బిక్కేరు బ్రిడ్జి 16 కోట్లరూపాయలతో తాటిపాముల- వస్తాకొండూరు బిక్కేరు బిడ్జి శంకుస్థాపనకు నీటిపారుదల, పౌరసరఫర శాఖ మాత్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ లు చేస్తున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ అన్నారు. సోమవారం మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే దాదాపుగా 30 ఏళ్ల నోచుకోలేని ఈ బ్రిడ్జిని నిర్మించడం తాటిపముల - వస్తా కొండూరు ప్రజల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు మోత్కూరు పట్టణం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని రామచంద్రు పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఏ.పి.ఐ.దీంసి. మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లారెడ్డి,, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి,,పోచం జగన్నాథం, ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్యని రాజు,అన్నెపు నర్సింహా, బుర్ర యాదయ్య,బందెల రవి, బందారు వెంకట్ రెడ్డి,అలకుంట్ల రాజు,ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మోత్కూరులో సి.పి.ఐ.కౌన్సిల్ సమావేశం

**హాజరు కానున్న కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి**

**మోత్కూరు ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య):** ఈనెల 22న సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం మోత్కూరు పట్టణంలోని కె. ఆర్. భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అన్నెపు వెంకట్సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్ల వెంకట్ రెడ్డి రానున్నారని చెప్పారు. జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శైలజ రామయ్యర్ వినతి

**లిమోత్కూరు ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య):** చేనేతలో ప్రధానంగా త్రిఫ్ట్ పథకంలో చేనేత కార్మికుడితో పాటుగా అవసరం ఉన్న అనుబంద కార్మికులకు ఇద్దరికి పని కల్పిస్తామని, ప్రభుత్వ ఇచ్చిన హామీలని అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనం శాంతి కుమార్, గంజి మురళీధర్ కోరారు. సోమవారం నాడు హైదరాబాదులోని నాంపల్లి చేనేత భవన్ లో ఐఏఎస్. అధికారి శైలజ



రామయ్యర్ కు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మోత్కూరులో విలేకరులతో మాట్లా డుతూ జియో టాగ్ను ఉన్న వారికి మరొకసారి రీ వెరిఫికేషన్ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని చెప్పారని నేటికీ రీ వెరిఫికేషన్ చేయటం లేదన్నారు. చేనేత కార్మికుల ఋణ మాఫీ ప్రాసెస్ నడుస్తున్నదని,

సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ ఋణ మాఫీ (దాదాపు 20 కోట్లు) ప్రభుత్వం దగ్గర ఉన్నయని వాటిని చేనేత కార్మికులకు ఉపయోగపడే విధంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిస్థామని నేటికీ అతీగతి లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆకస్మిక తనిఖీ

**వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**వైద్య అధికారి డాక్టర్ మనోహర్**


**మోటకొండూరు, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు వైద్య సేవలు అందివ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా వైద్య అధికారి డాక్టర్



మనోహర్ అన్నారు.

మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనికి చేశారు. ఈ సందర్భంగా అవుట్ పేషంట్ ఇన్ పేషెంట్ రిజిస్టర్స్, అన్ని రకాల ల్యాబ్ రిజిస్టర్స్, ఫార్మసీ స్టాక్ రిజిస్టర్, టిబి రిజిస్టర్స్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి. వైద్యాధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ మోజస్ రాజ్, హెచ్ ఈ ఓ నరసింహ, సూపర్వైజర్ సుగుణ, ఫార్మసిస్ట్ మమత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, సుభాషిని సిస్టర్, ఎల్డిసి సందీప్, జయమ్మ ఆయా తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరిక

### గులాబీ కండవాగప్పి పార్టీలోకి సాధాణంగా ఆహ్వానించిన కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్లగొండ, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** కేబిఆర్ క్యాంప్ కార్యాలయంలో సోమవారం నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో కనగల్ మండలం దోరేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిన్నపాక వినోద్. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాధనపూర్వకంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో అందరితో కలిసి పనిచేసే పార్టీ అభివృద్ధికి తోడ్పడాల్సిందిగా కోరారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల.. నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వం శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య, అయిత గోని శ్రీను, చిన్నపాక మహేష్, చిన్నపాక అశోక్, చెనగొని నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

### పోలీసు గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు



పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

## బెట్టింగ్,మత్తుపదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

### ఆన్లైన్ బెట్టింగులు,గంజాయిపై తల్లిదండ్రులు నిఘా వుంచాలి



**కల్యాణదుర్గం,ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో యువత ఆన్లైన్ బెట్టింగ్,క్రికెట్ బెట్టింగ్,మట్కా,గంజాయి, ఇతర మత్తు పానీయాలలై యువత బానిసై ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పట్టణ సిఐ యువరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా యువరాజ్ మాట్లాడుతూ యువత ఎక్కువగా ఆన్లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ ఈజీగా డబ్బులు వస్తాయనే అశతో లక్షల రూపాయలను బెట్టింగ్ లో పోగోట్టుకోంటున్నారు..అలాంటి పరిస్థితి మన కళ్యాణదుర్గంలో రాకూడదని దీనికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధుడై వుండాలన్నారు..అలాగే సిటీ కల్చర్ లో గంజాయి కు యువత ఎక్కువగా బానిసై అనేక వ్యాధులకు గురిఅవుతూ ప్రాణాలను తీసుకుంటు న్నారు. అలాంటి సంఘటన అనేకచోట్ల అలాంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రతి ఒక్కరూ సహాకరించాలన్నారు..ముఖ్యంగా తల్లితండ్రులు వారి పిల్లలు స్మార్ట్ మొబైల్ ద్వారా ఏమేమి చేస్తున్నారో వారిపై నిఘా వుంచి ఇలా బెట్టింగ్ ఇతర గంజాయి వ్యసనానికి పాల్పడితే అలాంటి వారిపై పోలిసులకు పిర్యాదు చేస్తే వారికి కౌన్సింగ్ ఇచ్చి వారికి వాటి గురించి అవగాహన కల్పిస్తామన్నారు...నిన్నటి రోజున హిందూపురంలో ఇలా ఓ యువకుడు బెట్టింగ్ భూతానికా భలై పోయాడాని అలా ఎవ్వరూ కూడా తమ పిల్లలను కోల్పోవద్దని తెలిపారు... ఎవరైనా ఇలాంటి వాటికి బానిసలై వుంటే వారిని పోలిస్ స్టేషనుకు సమాచారం తెలిపితే వారికి కౌన్సిలింగ్ ఇస్తామన్నార.'

## ఐ.ఎన్.టి.యుసి ట్రేడ్ యూనియన్ జెండా ఆవిష్కరణ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య):**
త్రిపురారం మండల కేంద్రం లో ఐ.ఎన్.టి.యుసి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఐ.ఎన్.టి.యుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్, రాష్ట్ర ఐ.ఎన్.టి.యుసి కౌన్సిల్ మెంబర్ నూకపంగా నాగయ్య, నల్గొండ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, డివిజన్ అధ్యక్షులు ఒంటెపాక విక్రమ్ మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి మాట్లాడుతూ కార్మికులందరూ ఐక్యతగా ఉండాలి. కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ని విశాఖ ఐ.ఎన్.టి.యుసి కార్మికులు శాలువ తో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

### ప్రభుత్వం స్పందించకుంటే లబ్ధిదారులచే ఆక్రమింప చేస్తాం.

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి.

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):**
నల్గొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 552 డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని లేనియెడల లబ్ధిదారులచే ఆక్రమింప చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.

సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన ఇండ్లు మౌలిక సదుపాయాలు కల్పించకుండానే లాటరీ ద్వారా లబ్ధిదారులను గుర్తించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఎంపికైన లబ్ధిదారులకు స్వాధీన పరచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. గత



ఐదు నెలలుగా పోరాట కమిటీ ఏర్పాటు చేసుకొని వివిధ రూపా లలో ఆందోళన చేసి తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ వివిధ అధికారులకు వినతిపత్రాలు ఇస్తూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఈ దీక్షలు 25 వరకు కొనసాగు తాయని అప్పటివరకు అధికారులు స్పందించి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని అన్నారు. లేనియెడల లబ్ధిదారులతో కలిసి ఆక్రమింప చేస్తామని పోలీసుల కేసులకైనా లాటీలకైనా బెదిరేది లేదని హెచ్చరించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ సోమవారం నుండి శుక్రవారం వరకు వార్డుల వారీగా రిలే నిరాహార దీక్షలు జరుగుతాయని అన్నారు. రెండవ రోజు 11వ వార్డు నుండి 20వ వార్డువరకు, మూడో రోజు 21 నుండి 30 వరకు, 4వ రోజు 31 నుండి 40 వరకు 5వ రోజు 41నుండి 48 వరకు తాసిల్దార్ కార్యాలయం జరిగే దీక్షలకు ఆయా వార్డు ల లబ్ధిదారులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షల లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, దండెంపల్లి సరోజ, ఉట్కూరి మధుసూదన్ రెడ్డి, పాల్గొని మద్దతు ప్రకటించారు.

మొదటిరోజు దీక్షలలో పోరాట కన్వీనర్ అవుట రవీందర్ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పోరాట సాధన కమిటీ సభ్యులు పగిళ్ల శ్రీను అండేకార్ రజిని, పార్వతి, గోలి సుజాత, సుంఖీశాల చెన్నకేశవులు, లతీఫ్ ఖాజా మొయినుద్దీన్ ఎండి జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

**నల్లగొండ రూరల్, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):**
పంచాయతీ మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించిన, పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ చూసైనా ప్రజా పాలన పేరుతో ప్రజాస్వామ్యబద్ధంగా హక్కుల కోసం ఉద్యమిస్తున్న వికలాంగుల ఉద్యమాలను అణిచివేస్తున్న,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించేందుకు వెంటనే ముందుకు రావాలని,భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం సూర్యాపేట జిల్లా మునగాల మండలం లోని కలకోవలో సమాజంలో అట్టడుగున ఉన్న వికలాంగుల సామాజిక వర్గానికి పంచాయతీ మున్సిపాలిటీలో ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ తమిళనాడు అసెంబ్లీలో చట్టం చేసిన తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హామీలు అమలు చేయాలని, ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమిస్తున్న వికలాంగులపై అక్రమ కేసులు బనాయిస్తూ, ప్రజా పాలన అంటూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమిళనాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నెరవేరుస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తూ రాజకీయాల్లో వికలాంగుల ఆత్మగౌరభాన్ని పెంపొందించేలా, పంచాయతీ మున్సిపల్ లో ఎన్నికలు వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేలా



తమిళనాడు అసెంబ్లీలో చట్టం చేసిన తమిళనాడు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ను చూసి అయినా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన తీరు మార్చుకొని అసెంబ్లీ ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చడంతో పాటు ఎ ఐ సి సి ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించేలా వెంటనే అసెంబ్లీలో చట్టం చేయాలని, ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగుల పింఛను 6000కు పెంచాలని, ఆర్టీసీలో వికలాంగులకు 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు తరహాలో 15 లక్షల రూపాయలతో వికలాంగుల బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని,రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని, వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా ఏర్పాటుచేసి వికలాంగుల సంక్షేమ శాఖకు వికలాంగుండే మంత్రిగా నియమించాలని డిమాండ్ చేశారు.సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాలాభిషేకం కార్యక్రమంలో సంఘం మునగాల మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి,సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, విద్యార్థి సంఘం నాయకులు కొల్లూరి సాయి వికాస్, సాయి విక్రమ్, వినయ్, నాగవాణి, కావ్య,విన్నం, జ్వాల, వెగ్గలం మహేశ్వరి, స్వాత్విక, సత్యనారాయణ,సక్కుబాయమ్మ, ఆదయ్య, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం

### పేద బడుగు బలహీన వర్గాలు రైతులకు భూములున్న ఆసాము ల కోసం భూభారతి తీసుకొచ్చింది.

### రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి 20 25 చట్టంపై అవగాహన సదస్సు.

### రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):**
భూ భారతి ద్వారా సాగులో ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా, చందంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మంత్రి మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందని, జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి-లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు



పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.

తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి 100 సంవత్సరాలు పనికొచ్చేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, చందంపేట మండలంలోని పలు గ్రామాలలో అటవీ భూములకు పట్టాలిచ్చారని, అయితే గడచిన పదేళ్లలో రైతులు చాలా సమస్యలను ఎదుర్కొన్నారని, వీటన్నిటికీ ఎంజాయ్ మెంట్ సర్వే చేసి నిజమైన హక్కుదారులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే డి ఫారెస్ట్ అసైన్డ్ భూముల సమస్యలు ఉన్నాయని, తిరుమలగిరి సాగర్ లాగే చందం పేట మండలాన్ని పైలెట్ మండలంగా తీసుకొని ఇక్కడి సమస్యలను పరిష్కరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్నందున అదనపు కోటా కింద ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పూర్తి చేయడంతో పాటు, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నియోజకవర్గంలోని భూములకు సాగునీటి తీసుకొస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1800 కోట్లతో ఏదుల నుండి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని, దీని ద్వారా లక్ష 50 వేల ఎకరాలకు సాగునీరు వస్తుందని ,దీంతో పాటు, చిన్న చిన్న లిఫ్టులన్నిటిని పూర్తి చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూభారతి తీసుకు వచ్చిందని, దీంతోపాటు, పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వ అమలు చేస్తున్నదని,వీటన్నిటిని వినియోగించు కోవాలని కోరారు.శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ధరణిలో అనేక సమస్యలు ఉండేవని సాగు కాలాన్ని తీసివేశారని, అలాగే కొన్ని గ్రామాలు ధరణిలో బ్లాక్ చేయడం జరిగిందని, వీటన్నిటిని పరిష్కరించేందుకు భూ భారతి తీసుకు వచ్చిందని, డీ ఫారెస్ట్ భూములు పరిష్కరించే దిశగా ఆలోచించాలని, నల్గొండ జిల్లాలో సర్వేయర్లు తక్కువగా ఉన్నందున మండలానికి ఒక సర్వేయర్ ను నియమించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమిపై ఉన్న వారికె పట్టాలు ఇవ్వాలని, సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని ,భూభారతి పై విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ అందరికీ మేలు జరిగేలా భూ భారతిని తీసుకురావడం జరిగిందని తెలిపారు. 2020లో వచ్చిన ధరణి వల్ల చందంపేట మండలంలోని 6 గ్రామాలు బ్లాక్ లో ఉన్నాయని, భూ భారతి ద్వారా వాటిని పరిష్కరించే అవకాశం ఇప్పుడు ఉందన్నారు. మోఖ మీద ఉన్న వారి పేరును భూ భారతి ద్వారా ఎక్కించే బాధ్యత రెవెన్యూ శాఖదేనిని, భూభారతి ద్వారా తహసిల్దార్ ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30వ రోజు పని పూర్తవుతుందని, ఒకవేళ కానట్లయితే 31వ రోజు ఆటోమేటిక్ గా అవుతుందన్నారు. ఈ అధికారాలు ఆర్డీవోకు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం ఏర్పాటు చేసే అవకాశం, సంవత్సరానికి ఒకసారి భూమి రికార్డులను అప్డేట్ చేసె అవకాశం భూ భారతిలో ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. చందంపేట మండలంలో ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఏఎస్‌డబ్ల్యూఓఊ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):**
స్థానిక నల్గొండ హైదరాబాదు రోడ్లో గల వివేకానంద విగ్రహం వద్ద అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఏ ఎస్ డబ్ల్యు ఓ టీం ఊ వారి ఆధ్వర్యంలో ప్రారంభించిన చలివేంద్రం వద్ద సోమవారం రుద్రాంశ శక్తి పీఠం సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెన్నోజు లక్ష్మణాచారి గురూజీ, వారి కుమారులు రుక్మాకర్ చారి, నాగేంద్ర చారి లుపాల్గొని మజ్జిగ పంపిణీ చేశారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్ కంచల రఘురాంరెడ్డి లు మాట్లాడుతూ జీవనశైల్లో భాగంగా బయటకు వచ్చి పనులు చేసుకొని వెళ్తున్న వారికి ఎండకు చల్లని మజ్జిగ అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రుద్రాంశ శక్తి పీఠం గురూజీ



లక్ష్మణాచారి మరియు వారి కుమారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఏ ఎస్ డబ్ల్యు ఓ చేస్తున్నటువంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ఏ ఎస్ డబ్ల్యు ఓ టీం సభ్యులం దరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు దోనాల లింగారెడ్డి, పాలకూరి నర్సింహా గౌడ్, అయితరాజు ప్రసాద్, చర్లపల్లి అశోక్, ఇటికాల సైదులు, దేప నవీన్ రెడ్డి, కట్టెబోయిన సంజీవ యాదవ్, మందడి రామ్ రెడ్డి, యలిజాల శంకర్, తుమ్మలపల్లి మహేష్, బూతరాజు సైదులు, ఆదిమల్ల దేవేందర్, శివశంకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# సర్వీస్ రోడ్డు పనులు పరిశీలించిన బిజెపి నాయకులు, ఆర్డీఓకు వినతి

**చౌటుప్పల్, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలో చేపట్టిన సర్వీసు రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పనులను సోమవారం బిజెపి నాయకులు పరిశీలించారు. సర్వీసు రోడ్డు పనులు చేపట్టి సంవత్సరం కావలసిన పనులు పూర్తి కాలేదని, పనులు నాణ్యతగా చేయడం లేదన్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణం పనులు, డ్రైనేజీల నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో దుకాణాల యజమానులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతుందని, సర్వీసు రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతూ బిజెపి నాయకులు ఆర్డీఓ కు వినతిపత్రం అందజేశారు. సర్వీసు రోడ్డు పూర్తికాకపోవడం వల్ల వాహనదారులు పార్కింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని, ఇదే అదునుగా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ చాలన్ లు రాయడం జరుగుతుందని, సర్వీసు రోడ్డు పనులు పూర్తి అయ్యేవరకు ట్రాఫిక్ పోలీసులు చాలన్ లు రాయడం మానుకోవాలని, స్థానికులకు హెల్మెంట్ పెట్టుకునే విషయంలో వినాయకుడి ఇవ్వాలని కోరుతూ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్కు బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో టాయిలెట్స్ ను పరిశీలించారు. టాయిలెట్స్ శుభ్రంగా ఉంచడం లేదని, సరైన నీటి సదుపాయం లేదని, నీటి సదుపాయం కల్పించి టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు ఆర్టీసీ డిపో మేనేజర్ ను కోరారు. బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కదారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో నాయకులు దూడల బిక్షం గౌడ్, రమణగోని శంకర్, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, బత్తుల జంగయ్య, ఉడుగు యాదయ్య, వెంకటేశం, కదారి అయిలయ్య, కాసుల వెంకటేశం, ఉష్కాగుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





# "సబ్ కా సాత్ సబ్ కా వికాస్" బిజేపీ ప్రభుత్వంతో సాధ్యం

**మోత్కూరు, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** దేశంలో 2020 సంవత్సరంలో కరోనా కష్టకాలంలో ప్రజలు అల్లాడి పోతున్న తరుణంలో పేద ప్రజల సంక్షేమానికి రేషన్ కార్డుల లబ్ధిదారులకు ఉచితంగా ఐదు కిలోలు బియ్యాన్ని కేంద్రంలో ఉన్న బా.జ.పా.ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని భా.జ.పా మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ అన్నారు. సోమవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పి.ఎం.జి.ఎస్.వై. ద్వారా రహదారుల్లేని గ్రామాలకు అన్ని కాలనీలో ప్రజలకు అనుకూలంగా ఉండే రహదారిని నిర్మించే కేంద్ర ప్రభుత్వమే అన్నారు.మహాత్మా గాంధీ ఎన్ఆర్ ఈ జి ఏ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ప్రాంతాల్లోని మౌలిక సదుపాయా గ్రామాలలో సిసి రోడ్లు ,మరుగుదొడ్లు, ప్రభుత్వ మోదీ హయాంలో భారత్ ను ప్రపంచంలో అభివృద్ధికి ఐకానిక్ లాగా తీర్చిదిద్దారని అన్నారు. భా.జ.పా చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక కొన్ని రాజకీయ పార్టీలు తమ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు దేశంలో మోడీ నాయకత్వంలో బా.జ.పా.బలపడుతుందని, సబ్ కా.. సాత్ – సబ్ కా వికాస్ మోడీతో సాధ్యమన్నారు.

అదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బా..జ.పా. కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని, కోరారు. మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుంచి బా.జ.పా. పక్షాన పోటీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ప్రధాన కార్యదర్శి రాదారపు మల్లేశం, , గుంటి సతీష్,, లేలెల్ల బాల నర్సయ్య, ,నల్ల పోగుల వెంకటేష్, ,బత్తిని సతీష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.








## మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను సన్మానించిన గంగారాములు

**చౌటుప్పల్, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రత్న నగర్ బేడ బుడగ జంగాల కాలనీలోని దేవాలయం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ లను మాజీ వార్డు సభ్యులు, బేడ బుడిగ జంగాల సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు పస్తం గంగా రాములు ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ చేసినందుకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మాదని గోపాలు, చౌటుప్పల్ మండల అధ్యక్షుడు తురుపాటి శంకరయ్య, సీతారామ దేవస్థాన ధర్మకర్త తురుపాటి నరసింహ, పస్తం యాదయ్య, పస్తం కృష్ణ, మాదని ఎల్లప్ప, పస్తం రాంబాబు, తూర్పాటి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు నాగమణికి సన్మానం

**చౌటుప్పల్,ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని బంగారిగడ్డ ప్రాథమిక ఉన్నత పాఠశాల సోషల్ ఉపాధ్యాయురాలు నేలంటి నాగమణి ఉద్యోగ విరమణ పొందడంతో సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తదితర ప్రజా ప్రతినిధులు, పిఆర్టియు నాయకులతో పాటు సహా ఉపాధ్యాయులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కర్నే శివకుమార్, పిఆర్ టియు యూనియన్ నాయకులు మోటే సత్తయ్య, సుంకరి బిక్షం, జి.మధుసూదన్, కోమటిరెడ్డి మాధవరెడ్డితో పాటు సహా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అదేవిధంగా తూఫ్రాన్‌పేట ఉన్నత పాఠశాలలో చెన్నూరి నర్సింగరావు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులతో పాటు మాజీ ఎమ్మెల్సీలు కర్రె ప్రభాకర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నేడు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు

**- తహసిల్దార్ హరికృష్ణ**

**చౌటుప్పల్, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన "భూ భారతి చట్టం 2025 పై చౌటుప్పల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఈనెల 22వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంటకు అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని మండల తహసిల్దార్ హరికృష్ణ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు కు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భూభారతి చట్టం గురించి పూర్తిగా తెలుసుకొని అవగాహన పెంచుకోవాలని తహసిల్దార్ హరికృష్ణ తెలిపారు.




## మహిళలు, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కలిగిఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మనోహర్**

**యాదగిరిగుట్ట,(వార్తా వేధిక సూర్య):** మహిళలు ఆరోగ్యం మరియు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మనోహర్ అన్నారు. బోస్కో సేవా కేంద్ర, యాత్ర సంస్థల సంయుక్త నిర్వహణలో మహిళల జీవనశైలి – ఆరోగ్యం, పరిశుభ్రతపై యాదగిరిగుట్ట మండలంలోని చిన్నకందుకూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు ముఖ్యంగా స్థానిక ఆశా మరియు అంగన్వాడీ సిబ్బంది సేవలు సద్వినియోగం చేసుకోవాలని గర్భిణీ స్త్రీలు, బాలింతలు సరైన పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. వైద్య సేవలకోసం ప్రభుత్వ ఆసుపత్రిని వినియోగించుకోవాలని తద్వారా మెరుగైన వైద్య సేవలు పొందాలని ప్రయివేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోరదని అన్నారు.ఈ కార్యక్రమానికి వీలీడ్ ప్రోగ్రాం రాష్ట్ర కోఆర్డినేటర్ మల్లీశ్వరి అధ్యక్షత వహించగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జంగమ్మ, యాత్ర సంస్థ డైరెక్టర్ సురుపంగ శివలింగం, సబ్ సెంటర్ హెల్త్ అసిస్టెంట్ శ్యామల, ఉపాది హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్ లు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు, మహిళలు ఉపాది కూలీలు శ్యామల, సంతోష, జగన్, సంతోష, లావణ్య, యశోద, తదితరులు పాల్గొన్నారు.






# ఈదురు గాలుల బీభత్సం

## ఇల్లు కూలిపాయే.. మామిడి తోటలలో మామిడి రాలిపాయే....

**మోత్కూరు, ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని భీభత్సంతో మండలంలో పలు గ్రామాలలో మామిడి తోటలలో మామిడికాయలు రాలి పోవడంతో రైతులు త్రీవంగా నష్టపోయారు. అదేవిధంగా మండలంలోని దాచారం గ్రామంలో ఈదురు గాలుల భీభత్సంతో రెండు కరెంటు స్తంభాలు నేలకొరిగాయి. ఓ చెట్టు విరిగి ముంత లక్ష్మి ( 65) తీవ్ర గాయాలయ్యాయి. అండెం యాదవ రెడ్డి, గాద నర్సయ్య ఇల్లు కూలిపోయింది,

అదే గ్రామానికి చెందిన నర్మద రేకుల ఇల్లు కూలిపోగా ఇట్టబోయిన నర్సయ్య మామిడి తోటలో మామిడికాయలు రాలిపోయి కాయ దెబ్బతిన్నది.

ఈ గ్రామంలో సుమారు 100 ఎకరాల దాకా మామిడితోట వేసిన త్రీవంగా నష్టపోయారని దాచారం.గ్రామస్తులు తెలిపారు.

ఇల్లు కూలిపోయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లలలో ఇల్లు కూలిపోయిన వారికి మొదటి ప్రాధాన్యత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అదేవిధంగా విరీనం స్తంభాలను వెంటనే మరమ్మతులు చేయాలని, ఆరుగాలం పండించిన మామిడి తోటల రైతులకు ఈదురుగాలులలో నష్టపోయిన రైతులకు ఎకరానికి 10,000 ( పదివేలు) చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఆ గ్రామ సర్పంచ్ అండెం రజిత రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.





# ఉషారాణికి సేవారత్నం పురస్కారం

### హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నిర్వాహకులచే పురస్కారం అందుకున్న ఉషారాణి

**మోత్కూరు ఏప్రిల్ 21 (వార్త వేదిక సూర్య):** పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడం ద్వారా రవీంద్రభారతిలో ఈనెల 20న హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ సేవా రత్నం పురస్కారాలలో తనను ఉద్యమ నాయకురాలిగా గుర్తించి సేవరత్నం పురస్కారం అందజేశారని పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మోత్కూరు పట్టణానికి చెందిన పురస్కారం (అవార్డు గ్రహీత ) రేగోటి ఉషా రాణి తెలిపారు. సోమవారం నాడు ఆమె మోత్కూరు విలేకరులతో మాట్లాడుతూ పురస్కారం మరింత బాధ్యతగా స్వీకరించి రాష్ట్రంలో పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తామని ,ప్రధానంగా పద్మశాలి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ పురష్కారానికి సహకరించిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు మనం దుష్యంలత జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ నాయకులు పోచం బిక్షపతి లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# సర్వేల్ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నారాయణపురం, ఏప్రిల్ 21 (వార్తా వేదిక సూర్య):** సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామంలో మంచినీటి సమస్య తీరింది.ఈ నేపథ్యంలో గ్రామంలో మంచినీటి అవసరాలపై స్టార్టర్,మోటార్,పైపులు వైరు,ఇతర బోర్ల అవసరాలకు పైపులు సర్వేల్ గ్రామానికి ఇప్పించారు.తమ గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించినందుకుగాను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సర్వేలు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరమల్ల వెంకటేష్ గౌడ్,ఎల్లంకి చంద్రయ్య, వెనుముల శంకర్ రెడ్డి, చిలకరాజు రాజు,సుక్క స్వామి,బాజ అంజయ్య, బోల్లమల్ల సత్యనారాయణ,షేక్ అజాజ్,చిలకరాజు శివ, బాలగొని నరేష్, ఎల్లంకి రాజు,పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్,కరోబార్ ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.







# భూమాతను రక్షిద్దాం!!

ఆకాశం అగ్గైతున్నది భూగోళం బుగ్గైతున్నది,
నాగరికత విజ్ఞానం అని అశాస్త్రీయ దృక్పథాలతో,
వనమేధం చేయగ భూమీ సలసలమని కాగుతున్నది,
ఈ నాశనమిలాగె సాగితే
మనిషిజాతి ఏం కానున్నది ?

వేల ఫీట్ల లోతుకు బోర్లను భూమాతకు గుండెలో దించి,
భూమి ఒళ్ళు గుళ్ళ చేస్తివీ జీవ జలం
ఐపోగొడ్తివి,
గనులంటివి ఖనిజాలంటివి విచ్చలవిడి విర్రవీగితివి,
సహజ వనరులంతం చేస్తివి భూమాతను కుళ్ళ బొడిస్తివి !

ప్లాస్టిక్ భూతాన్ని తెస్తివి భూగోళం నింపి వేస్తివి,
పరిశ్రమలతో
అభివృద్ధని గాలిని విష తుల్యం చేస్తివి,
స్వచ్ఛమైన గాలీ నీరూ భూమి మీద మచ్చుకు దొరకదు,
జంతువులకు పశు పక్షులకూ కాల
యముడవే నీవైతివి !

ఓ మనిషీ ఆలోచించూ ప్రతి అడుగూ వేసే ముందూ,
అభివృద్ధికి అర్థం భూమిని చేరపట్టడ మసలే కాదూ,
నాగరికత అశాస్త్రీయతకు మారు పేరు కానే కాదు,
ప్రకృతి సమతుల్యత తోనే భూగోళం స్వర్గం కాదా ?

అందుకనే,

మొక్కలు నాటాలండీ భూతాపం తగ్గాలంటే,
చెట్లను నరకొద్దండీ మనమారోగ్యంగా ఉండాలంటే,
ప్లాస్టిక్ బ్యాగులు మానెద్దాం బట్ట
సంచులకు జై కొడుదాం,
నీరూ కరెంటు పొదుపుగ వాడీ సహజ వనరులను రక్షిద్దాం !

వృక్షో రక్షతి రక్షితః ,
జయహెూ ధరిత్రి మాతా,
జయ జయహెూ భారత మాతా !

**(ధరిత్రి దినోత్సవం పురస్కరించుకొని నా అక్షర సందేశం)**

**- కొండా మోహన్,** DFO
**7989748529.**



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** వనస్థలిపురం ప్రశాంతి విద్యానికేతన్ 1995-1996 పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమావేశం సోమవారం హస్తినపురంలోని ఒక హెూటల్ నందు నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ ఆత్మీయ సమావేశంలో అప్పటి మధుర స్మృతులు నేమారు వేసుకోవడం జరిగింది.ఇన్ని సంవత్సరాల తర్వాత ఇలా ఒకరికొకరు కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రారెడ్డి, పార్వతి, లక్ష్మీ, నాగభూషణం, సబితా, శంకర్ రెడ్డి మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నల్లగొండ పట్టణంలో పాలీసెట్ ఉచిత శిక్షణ

**నల్లగొండ, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** అన్ని ఫౌండేషన్ మరియు మైత్రి అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రన్స్ శిక్షణ మెరీడియన్ స్కూల్ క్యాంపస్ లో నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉచిత పాలిటెక్నిక్ శిక్షణకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు హాజరవుతున్నారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు హాజరవుతున్నారు మే 8 వరకు ఈ ఉచిత శిక్షణ నిర్వహించబడుతుంది. ఇందులో భాగంగా టిఎస్ఆర్జెసి రాసే విద్యార్థులకు కూడా ఎంపీసీ బైపీసీ గ్రూప్ విద్యార్థులకు కూడా ఉచితం శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

విద్యార్థిని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరని పోటీ పరీక్ష పైన అవగాహన కల్పించిన ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ లెక్చరర్స్ ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షులు పెరిక మధు గారు తెలిపారు మైత్రి అకాడమీ డైరెక్టర్ అశోక్ సార్ మరియు మెరీడియన్ స్కూల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ల ప్రధానం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 .(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వ ) నల్గొండలోని వృక్ష శాస్త విభాగం ఆధ్వర్యంలో టెర్రస్ గార్డెనింగ్ (మిద్దె తోట) పై 30 రోజుల వ్యవధి గల సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో




కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. శ్రీనివాస రాజు గారు మాట్లాడుతూ ప్రకృతితో అనుసంధానాన్ని కల్గించే ఈ కోర్సు మానసిక ఆనందానికి తోడ్పడుతూ జీవన నైపుణ్యాలను నేర్పించి, విద్యార్థులలో పర్యావరణాన్ని ప్రేమించే ధోరణిని పెంపొంస్తుందని, ఇటువంటి ముఖ్యమైన సర్టిఫికెట్ కోర్సు వృక్ష శాస్త విభాగం ఆధ్వర్యంలో నిర్వహించటం ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త అధిపతి డా. టి. అరవింద మాట్లాడుతూ మిద్దె తోట కోర్సు విద్యార్థులకు ఎంతో విలువైనదని, ఇది పర్యావరణం పై అవగాహనను పెంపొందించడమే కాకుండా స్థిరమైన జీవన శైలిని ప్రోత్సహిస్తుందని, తమ స్వంత ఆహారాన్ని అందించే మొక్కలను పెంచుకోవడం, కార్బన్ ఉద్గరాలను తగ్గించటం, జీవవైవిధ్యాన్ని రక్షించడం వంటి అంశాలను విద్యార్థులు ఇందులో నేర్చుకుంటూ మట్టిని సిద్ధం చేయడం, ఎరువుల తయారీ, మొక్కల సంరక్షణ వంటి చర్యల ద్వారా ఈ కోర్సు అనుభవత్మాకమైన విద్య ను అందిస్తుందని విద్యార్థులలో బాధ్యత, ఓర్పు మరియు సంతృప్తిని పెంచుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వృక్ష శాస్త అధ్యాపకులు ఎ. సంధ్య, డా. జి. సరిత, డా. పి. సునీత, అతుఫా పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో శిశు వికాస శిబిరం ముగింపు

**కల్యాణదుర్గం,ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** భాగంగా శిశువుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశములో పాఠశాల ప్రధానా









చార్యులు కరణం తిరుమల రావు మాట్లాడుతూ అమ్మానాన్నలు,గురువులే చిన్నారులకుఆదర్శమూర్తు లని,విదేశీ సంస్కృతి ప్రభావం కారణంగా జీవన మూల్యాలు క్షీణిస్తున్నవని, ఈ పరిస్థితులలో జీవనవిలువల నిర్మాణమునకు కావలసిన సంస్కారాలను రాబోవు తరాలకు అందించాల్సిన బాధ్యతతల్లిదండ్రులది, ఉపాధ్యాయులదే నని,శిశు వికాస శిబిరం లో మూడు నెలలు శిశువులకు ఆటల ద్వారా,పాటల ద్వారా,కథల ద్వారా అందించిన సంస్కారములు వారి శారీరక,మానసిక,ఆధ్యాత్మిక వికాసానికి తోడ్పడేవేనని అన్నారు.

పాఠశాల కార్యదర్శి శ్రీ రామమోహనగుప్త మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల వికాసానికి అవసరమైన అన్ని వ్యవస్థలు కల్పించామని,విలువలతో కూడిన విద్యా బోధన శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాలలో నేర్పబడునని అన్నారు.సహకార్యదర్శి శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ పిల్లలలో అనుకరణ శక్తి ఉంటుందని,వారు తల్లిదండ్రులను చూసి నేర్చుకుంటారని కావున ముందు తల్లిదండ్రులు కూడా ఆదర్శంగా ఉండాలని అన్నారు.

# బీసీలకు సముచితమైన స్థానం ఇవ్వాలి


**- జాజుల శ్రీనివాస్ గౌడ్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 21 .(వార్త వేదిక సూర్య):** ఈనెల 27న వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ బహిరంగ సభలో బీసీ ఆకాంక్షలను గౌరవించి బి ఆర్ ఎస్ లో సముచితమైన స్థానం ఇస్తామని ఈ సభలో హామీ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ ఈనెల 27వ తేదీన వరంగల్లో లక్షలాది మంది తోటి పార్టీ రజతోత్సవ మహాసభను నిర్వహించబోతుందని ఇదే సమయంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ మన ఇంటి పండుగ లాంటిది కాబట్టి ఇంటి పండుగకు తెలంగాణలోని నలుమూలల నుండి లక్షలాదిమంది తరలి రావాలి అని చెప్పి పిలుపునివ్వడం జరిగిందని బీసీలుగా మేము డిమాండ్ చేస్తున్నాం బీసీల ఆకాంక్షలను బి ఆర్ఎస్ పార్టీ గౌరవించి . రేపు జరిగే వరంగల్ మహాసభలో బీసీలకు స్పష్టంగా ఆ వేదిక నుంచి లక్షలాదిమంది సాక్షిగా అనౌన్స్ చేయాలని డిమాండ్ చేస్తున్న మన్నారు. టిఆర్ఎస్ పార్టీ 2001లో ఆవిర్భవించి ఏప్రిల్ 27వ తేదీ నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని ఈ 25 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పుట్టుక నుంచి నేటి వరకు ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్ళు అదేవిధంగా పిడికెడు శాతం కూడా లేనటువంటి అరసాతం కూడా లేనటువంటి వెలమ సామాజిక వర్గానికి సంబంధించిన వాళ్లే పార్టీ అధ్యక్ష పదవులు అనుభవించా రన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి అవకాశం వస్తే రెండు సార్లు వారే అనుభవించారని కెసిఆర్ తప్పుకుంటే కేటీఆరే వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నారు తప్ప మరి బీసీలకు టిఆర్ఎస్ పార్టీ పగ్గాలు ఎందుకు ఇవ్వరని మేము అడుగుతున్నాం అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పగ్గాలు బీసీలకు ఇస్తామని అనౌన్స్ చేస్తే వరంగల్ సభకు బీసీలు లక్షలాదిగా వస్తారని మీరు బీసీలకు అనౌన్స్ చేయకుండా మేము బీసీలకు భవిష్యత్తులో బీసీ ముఖ్యమంత్రి ఇస్తామని గాని బీసీలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఇస్తామంటే ఏ విధంగా నమ్మాలి అన్నారు. 60 లక్షల మంది సభ్యత్వం ఉంటే మందిలో 55 లక్షల మంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలే అంటే 90% సభ్యతాలు మావి మేము జిందాబాద్ కొట్టింది మేము జెండాలు మూసింది మేము మీ పార్టీ పునాదులే బీసీల త్యాగాల మీద నిలబడ్డదని మరి ఎందుకు బీసీలకు బిఆర్ఎస్ పార్టీ లొ సముచితమైన గౌరవం ఇవ్వడం లేదు ఎందుకు బీసీలకు తగినంత రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో నేలపట్ల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి నల్ల సోమమల్లన్న కోశాధికారి నకిరేకంటి కాశయ్య గౌడ్, చిక్కుళ్ల రాములు , గుండా కోటప్ప, గంజి బిక్ష్మయ్య నేత, జిల్లా అధినారాయణ, చొల్లేటి రమేష్ ఉవజన అధ్యక్షులు మల్లికార్జున యాదవ్, సైదులు గౌడ్ ,పోలె సైదులు గౌడ్ నల్ల మధు యాదవ్, అధ్యక్షులు విద్యార్థి సంఘం నాయకులు భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# నిడమనూరులోని శివాలయంలో దళితుల ఆలయ ప్రవేశం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** నిడమనూరు మండల కేంద్రంలోని శివాలయంలోకి కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళిత సంఘాలతో కలుపుకొని దళితులు ఆలయ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ శివాలయంలోని పూజారి దళితుల పట్ల ఆలయం చిన్నచూపు చూస్తున్నారని, దళితులను అంటరాని వారిగా చూస్తూ దూరంగా ఉండాలని ముట్టుకోవడానికి నిరాకరిస్తూ కొబ్బరికాయల సైతం బయటకొట్టుకోవాలని అంటున్నారని పేర్కొన్నారు. ఇక్కడ దళితులు గర్భగుడిలోకి ప్రవేశించే అవకాశం లేదని, పూజలు అర్చనలు చేసేటప్పుడు గోత్రం చెప్పగానే దూరం పెడుతున్నారనీ, శటగోపం పెట్టట్లేదని, దళితుల పెళ్లిలకు, దళితవాడలో వినాయక విగ్రహాల పూజలకు రావడానికి నిరాకరిస్తున్నారని వారు తెలిపారు. 78 ఏళ్ల స్వతంత్ర దేశంలో ఇంకా మనువాద భావజాలాలు పోవడం లేదని, ఇంకా వివక్ష రూపాలు దళితులను పట్టిపీడిస్తున్నాయని వారన్నారు. మనువాదం మీద,నాటి బ్రాహ్మణిజం మీద అంబేద్కర్ కులవ్యక్షకు అంటరాని తరానికి వ్యతిరేకంగా మహత్తరమైన పోరాటాలు నడిపారని వారు తెలిపారు. సమాజంలో అంటరానితనం పోయి సమానత్వం రావాలని అంబేద్కర్ పోరాడారని ఇలాంటి సమాజం కోసం దళితుల్లో చైతన్యం రావాలని అందుకు రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను మాట్లాడుతూ దళితులను అవమానకరంగా చూసి దేవాలయాల్లోకి నిరాకరించినట్లయితే అటువంటి వారిపైన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వివక్ష ఏ రూపంలో ఉన్న ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని,చట్టాలు, యంత్రాంగం, అధికారులు దళితులకు



అండగా నిలబడాలని వారు కోరారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితుల పట్ల వివక్ష రూపాల పైన ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహిస్తామని, పూలే, అంబేద్కర్ ఆశయ సాధనకు దళితుల్లో చైతన్యం తీసుకు రావడానికి కృషి చేస్తామని అన్నారు. దళిత సంఘాల నాయకులతో కలిసి.. స్థానిక దళితులను మహిళలను తీసుకొని ఆలయ ప్రవేశం చేసి గర్భగుడిలో కొబ్బరికాయలు కొట్టి పూజారి చేత అర్చనలు చేయించారు. దళితుల పెళ్లిళ్లకు వినాయక మండపాల వద్ద పూజలకు రాకుండా నిరాకరించినట్లయితే సహించేది లేదని, ఆలయంలో వచ్చిన ప్రతి దళితులకు మనుషులంతా సమానమనే పద్ధతులు పూజలు అర్చనలు చేయాలని లేకుంటే అలా నిరాకరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి జైలుకు పంపాలని ఈ సందర్భంగా వారు అధికారులు కోరారు. భవిష్యత్తులో ఇటువంటి అంటరాని,వివక్ష దళితుల పట్ల చూపించినట్టయితే సాయం చేయలేదని స్థానిక పూజారితో వారు మాట్లాడారు. ఇకపై అన్ని శుభకార్యాలకు వెళ్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెమడాల పరుశరాములు, బొట్టు శివ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడి రెక్క మల్లయ్య, గాదే నరసింహ, బొల్లు రవి, కందుకూరి కోటేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు బొజ్జ పుల్లయ్య, వింజమూరి ప్రభాకర్ ,బొజ్జ చిన్న మాదిగ, ఆది ముళ్ల ఎల్లయ్య, దంతాల నాగార్జున, వింజమూరు శివ, దోరేపల్లి మల్లయ్య, కోరే రమేష్, మలికంటి చంద్రశేఖర్, బొజ్జ బండి శ్రీను, పెరుమళ్ళ మట్టయ్య,బొజ్జ యేసు, బొజ్జ శేఖర్, వింజమూరు పుల్లయ్య, పెరుమాళ్ళ మధు, బొజ్జ సత్తమ్మ, బొజ్జ రవి, బొజ్జ నాగయ్య, వింజమూరు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కతాల్గూడలో బడి బాట ర్యాలీ

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్పించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ అన్నారు.

సోమవారం నల్గొండ పట్టణంలోని 11వ వార్డు కతాల్ గూడ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులు వార్డు పెద్దలు కలిసి అర్బన్ కాలనీలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ విశాలమైన ఆట స్థలం, ఆకర్షణీయమైన తరగతి గదులు, ప్రతి తరగతి గదిలో ఫ్యాను,డ్యూయల్ డెస్క్ లు, పచ్చని చెట్లు కలిగిన ఆహ్లాదకరమైన వాతావరణం , ఇంగ్లీష్ మీడియం స్కూల్ కతాల్ గూడెంలో ఉండడం అభినందనీయమని అన్నారు. నవోదయ, గురుకుల ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,వారానికి మూడుసార్లు రాగి జావా, మూడు కోడిగుడ్లతో పౌష్టికాహారం మధ్యాహ్నం భోజన సదుపాయం, యూనిఫామ్ ,పుస్తకాలు నోట్ బూక్లు ప్రభుత్వ పాఠశాలలో అందజేయడం జరుగుతుందని అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత నిత్యం అందించే ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మన చెంత నుండగా వేలకు వేల ఫీజులు కట్టి ప్రవేటు పాఠశాలకు పంపవలసిన అవసరం లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, మాజీ కౌన్సిలర్లు దండంపల్లి సత్తయ్య ,కంకణాల నాగిరెడ్డి ,పజ్జూరి పరమేష్, సిఐటియు జిల్లా




సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఎస్ కె రఫీ, ఉపాధ్యాయులు చంద్ బీ , రాజశేఖర్ , భవాని,మధు అంగన్వాడి టీచర్ రమాదేవి, ఆర్ పి మమత,తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఆధ్వర్యంలో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్లో అన్నప్రసాద కార్యక్రమం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 21(వార్త వేదిక సూర్య):** ఏ ఎస్ డబ్ల్యూ ఓ జాయింట్ సెక్రెటరీ సంజీవ యాదవ్ పుత్రుడి జన్మదిన సందర్భంగా స్థానిక నల్గొండ పట్టణంలోని పానగల్ దగ్గరలో గల చారుమతి చైల్డ్ కేర్ సెంటర్లో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ టఏ ఎస్ డబ్ల్యూ ఓ) ఆధ్వర్యంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ జాయింట్ సెక్రెటరీ %జీవి% కట్టెబోయిన సంజీవ యాదవ్ కవిత దంపతుల కుమారుడు ఈశ్వర్ జన్మదినం సందర్భంగా సంజీవ సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సురకారపు యాదగిరి గౌడ్, వైస్ చైర్మన్ కంచర్ల రఘురామ్ రెడ్డిలు మాట్లాడుతూ చిన్నపిల్లలు ఉన్న చారుమతి చైల్డ్




కేర్ సెంటర్లో తన కుమారుని జన్మదిన సందర్భంగా తన కుమారుని వయసు గల చిన్నపిల్లలకు ఏదో ఒక రకంగా సహాయం చేయాలని ఇంత మంచి కార్యక్రమానికి సహకరించిన కట్టెబోయిన సంజీవ యాదవ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ASWO టీం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ఇంకా ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేయడానికి మన సంస్థ సభ్యులే ముందుకు వస్తున్నందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు అని అన్నారు. అలాగే చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వారు అమ్మ సచ్చేంద్ర సేవా సంస్థ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకూరి నరసింహ గౌడ్, కట్టెబోయిన మణికంఠ యాదవ్, దోనాల లింగారెడ్డి, చర్లపల్లి అశోక్, ఐతరాజు ప్రసాద్, మందడి లింగారెడ్డి, యలిజాల శంకర్, తుమ్మలపల్లి మహేష్, జాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూ సమస్యలు తీర్చేందుకే భూభారతి చట్టం

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 21 .(వార్త వేదిక సూర్య):** రైతుల భూ సమస్యలు తీర్చేందు కే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం-2025 తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. భూ భారతిపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా సోమ వారం ఆమె నల్గొండ జిల్లా, గుండ్ల పల్లి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై రైతులకు తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల చట్టం -2025) పై అవగాహన కల్పించారు.

ధరణిలో భూములకు సంబంధించి సవరణలు చేసేందుకు అవకాశం లేదని,భూ భారతి లో రికార్డులను అప్ డేట్ చేసే అవకాశం ఉందన్నారు. సక్సేషన్ ,మ్యుటేషన్ కు దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో అవుతుందని,30 రోజులలో కాకుంటే 31 వ రోజు ఆటోమేటిక్గా అవుతుందన్నారు.భూ భారతిలో క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మీదటే భూములు రిజిస్ట్రేషన్ చేసే అవకాశం ఉందని తెలిపారు. ధరణిలో అనుభవదారులకు ప్రాధాన్యత లేదని,భూ భారతిలో అనుభవదారుకు ప్రాధాన్యత ఉంటుందని





అన్నారు.భూ భారతిలో భూములకు సంబంధించిన వివరాలన్నీ ఆన్లైన్లో నమోదు చేయబడతాయని, ఈ వివరాలన్నీ అన్ని శాఖలకు పంపించడం జరుగుతుందని, ఎవరైనా ఈ వివరాలను చూసుకోవచ్చని అన్నారు.ఆధార్ కార్డ్ లాగే భూములకు భూదార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, రుణాలు కావాలంటే రైతు ఎలాంటి కాగితాలు సమర్పించాల్సిన అవసరం లేదని, ఆన్లైన్లో ఉన్న భూముల వివరాల ఆధారంగా రైతుకు రుణం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ధరణిలో లేని అప్పీల్ అవకాశం భూ భారతి లో ఉందని ఆమె వెల్లడించారు. అప్పీల్స్ అవకాశం భూ భారతి లో ఉందని, ధరణి ఉన్న సమయంలో రిజిస్ట్రేషన్లు సవరణలు చేసే అధికారం లేదని ,ఇప్పుడు జిల్లా స్థాయిలోనే సవరణలు చేసే అధికారం ఉందని ఆమె తెలిపారు. ఒక వేళ రైతు న్యాయ సహాయం అవసరమైతే ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు.సాదా బైనామీల వివాదాల పరిష్కారం భూ భారతిలో ఉందని అన్నారు. దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, తహసిల్దార్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by POLOJU SRINIVASACHARY ,and Printed at SURYA DIGITAL PRINTERS, H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality,Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. Editor: POLOJU SRINIVASACHARY. RNI. Title-Code:- TELTEL12333, Cell:9985389183. Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com